PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 131 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 09 మే 2025

**వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు**




**అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక**






వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 131 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 09 మే 2025

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్






**హైదరాబాద్,మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువు లను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపుని చ్చారు. చెరువులు కనుమరుగైతే మన మను గడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగ పడుతుందని తెలంగాణ వివరాలు 2లో



☛ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం ☛అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్ ☛దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి ☛సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు

# ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

**న్యూఢిల్లీ,మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి వివరాలు 2లో

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

☛వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
☛ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
☛పాల్గొన్న నలుగురు మంత్రులు



**ఖమ్మం,మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని వివరాలు 2లో



# ఆపరేషన్ సిందూర్ అద్భుతం

- ఆర్మీకి మంత్రి ఉత్తమ్ అభినందనలు

**సూర్యాపేట,8 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులకు భారీత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థించారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి వివరాలు 2లో

# నగరంలో హైఅలర్ట్...



**హైదరాబాద్,మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఈ నెల 10వ తేదీ నుంచి హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రారంభ వేడుకలు నిర్వహించనున్న గచ్చిబౌలి స్టేడియంను ఆధీనం చేసుకున్న పోలీసులు అనువణువు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకో వడంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. పోటీలో పాల్గొనే అందగత్తెలు రాష్ట్రం లోని పలు ప్రాంతాలను సందర్శించనుం డడంతో ఆయా ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరు పర్యటించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి జితేందర్ ఇప్పటికే ఆదేశించిన విషయం తెలిసిందే. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు ఇప్పటికే పలుమార్లు పోలీసు అధికారులతో సమావేశం నిర్వహిం చారు. పోటీల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి చర్చించి, ఆదేశాలు జారీ చేశారు. పోటీలో పాల్గొనేందుకు 120 దేశాలకు చెందిన అందెగత్తెలు ఇప్పటికే నగరానికి వచ్చారు. వారికి స్టార్ హెూటళ్లలో బస ఏర్పాటు చేశారు, హెూటళ్ల వద్ద, వారు ప్రయాణించే మార్గాల్లో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటన జరిగినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పోలీసులు భారీగా భద్రతను ఏర్పాటు చేశారు.సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ గజారావు భూపాల్ పోటీలకు భారీ భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు.మిస్ వరల్డ్ పోటీలకు వివరాలు 2లో



# ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు : వీసీ సజ్జనార్

**హైదరాబాద్,8 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలు ఆధార్ కార్డు చూపిస్తే వారికి జీరో టికెట్ జారీ చేసి ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. అయితే చాలా ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు అప్డేట్ చేయించిన ఆధార్ చూపిస్తేనే జీరో టికెట్లు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఓ ప్రయాణికుడు వివరాలు 2లో

# కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు



**హైదరాబాద్,8 (పిసిడబ్ల్యూ న్యూస్):** నీటి పారుదల శాఖలో ఏఈ, జేటీవోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈ దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్నదని మండిపడ్డారు. పెండ్లి పేరుచెప్పి పదో తరగతి ఫలితాలు వాయిదా వేయడం, పూటకో కారణం చెబుతూ నియామక పత్రాలు అందజేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్య మంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రచార ఆర్భాటాలు పక్కనబెట్టి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.'దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా ఉంది ఇరిగేషన్ శాఖలో 224 ఏఈ, 199 జేటీవోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి. కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురాన్ని లేకుండా చేస్తున్నది దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం. పది రోజుల్లో ఐదు సార్లు నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని వాయిదా వేసి, వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయం. కొండంత సంతోషం తో హైదరాబాద్‌కు రావడం,

వివరాలు 2లో

# జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

☛ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తారా ☛పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ



**న్యూఢిల్లీ,మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశం పై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహిం చాలని అన్నారు. ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్÷-టస్ట్రైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. గురువారంకోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ- హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు.

## నగరంలో హైఅలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈవెంట్ కొనసాగుతుందని అన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటికే 80శాతానికి పైగా అతిథులు, పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారికి కేటాయించిన హోటళ్ల వద్ద కూడా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అతిథులు స్టే చేసే పరిసరాలను రెడ్ జోన్, గ్రీన్ జోన్‌గా ప్రకటించామని, వాటికి అనుగుణంగా సెక్యూరిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. అను మతి లేకుండా ఎవరికి లోపలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో చాలా ప్రదేశాలను అతిథులు సందర్శి స్తారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం ఎలాంటి ట్రాఫిక్ డైవర్షన్‌లు ఉండవని అన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని తీసుకెళ్తామని చెప్పారు. సిఎం , గవర్నర్, మంత్రులు, వీవీఐపీ, వీఐపీలకు ప్రోటోకాల్ ఉంటుం దని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోర్స్‌ను తెప్పించా మని అన్నారు. 31వ తేదీన మిస్ వరల్డ్ ఫైనల్ ఉండనుందని, దానికి అనుగుణంగా భద్రత చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

నిరాశతో వెనుతిరిగి పోవడం విద్యార్థుల వంతు అవుతు న్నది. పెళ్ళి పేరు చెప్పి, పదో తరగతి ఫలితాలు వాయిదా వేయ డం, పూటకో కారణం చెబుతూ, నియామక పత్రాలు అంద జేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారింది. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ ప్రచార ఆర్భాటం పక్కన బెట్టి, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు లకు వెంటనే నియమక పత్రాలు అందించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌లో ప్రతిభ చాటి, ఏఈ, జేటీవోలుగా నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు.'

## అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

### - 109 దేశాల నుంచి కంటెస్టెన్‌ల రాక

**హైదరాబాద్,మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ఈనెల 10 నుండి 31 వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 109 దేశాల నుండి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఇతర దేశాల నుండి మరికొంతమంది పోటీదారులు ఇంకా వచ్చే అవకాశముంది. శు క్రవారం లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు-, అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు- గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయ వాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీ-దారులు తమ దేశాల తరఫున ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. ఇక పోటీ-ల్లో పాల్గొనే పోటీ-దారులు దాదాపు నెల రోజులపాటు- తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న హైదరాబాద్ లోని హై-టె-క్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే జరగనుంది. మిస్ వరల్డ్ పోటీ-లను వరుసగా రెండేళ్ల పాటు- భారత్ లో నిర్వహించడం తొలిసారి. ఈ అరుదైన గౌరవం దేశానికి మాత్రమే కాదు.. ముఖ్యంగా తెలంగాణకు కూడా విశ్వవేదికపై విశిష్ట గుర్తింపునిస్తుంది.



## పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు-వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ టస్రైక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

## వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు

**ఉగ్రవాదులు భారత్ వైపు చూస్తే నూకలు చెల్లినట్టే**

**హెచ్చరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**భారత సైన్యానికి సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న సీఎం**

**హైదరాబాద్,మే8 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత సార్వభౌమాధికారం వైపు కన్నెత్తి చూసినా అలాంటి వారికి ఈ భూమి మీద నూకలు చెల్లినట్టే అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉగ్రవాదులను హెచ్చరించారు. భారతీయ వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు ఉందన్నారు. భారత వీర జవానులు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ ఉనికి లేకుండా చేయగలరని అన్నారు. భారతీయ సైన్యం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్‌ను ఎవరూ ఆపలేరని, భారతదేశ రక్షణ కోసం మేమంతా ఒక్కటే అన్నారు. వీర జవానులు ఏ చర్య తీసుకున్నా అందుకు మద్దతుగా వారి వెంట నడవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ముఖ్యమంత్రి ముందుండి ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి చిత్రపటాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వీర జవానులకు దేశం అండగా నిలబడుతుందని ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్‌కు గట్టిగా హెచ్చరించారు. భారత వీర జవానులకు దేశ ప్రజలందరూ అండగా ఉన్నామని, భారత దేశ సార్వభౌమాధికారం మీద ఎవరు దాడి చేసినా వారిని వదలిపెట్టబోమనే సందేశాన్ని ఈ తెలంగాణ గడ్డమీద నుంచి ఇవ్వడానికే ఈ ర్యాలీ నిర్వహించామని చెప్పారు. భారత వీర జవాన్లకు అండగా నిలబడి, వారికి ఒక స్ఫూర్తిని ఇవ్వ డానికి ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాల ప్రతినిధులు, మాజీ ఆర్మీ అధికారులు, రాష్ట్ర పోలీసు అధికారులు, సచివాలయ ఉద్యో గులంతా వేలాదిగా ఈ సంఘీభావ ర్యాలీకి తరలివచ్చి మన సైనికు లకు అండగా నిలిచినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు, పాకిస్తాన్ పాలకులతో పాటు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి ఈ దేశ సార్వభౌమాధికారంపై దాడి చేయాలనుకున్న ప్రతి ఒక్కరికీ ఈ ర్యాలీ ద్వారా హెచ్చరిస్తున్నాం అన్నారు. మా వైపు కన్నెత్తి చూసినా ఈ భూమి మీద మీకు నూకలు చెల్లినట్టే అన్నారు. ఈ భూమి మీద నివసించడానికి మీరు అర్హత కోల్పోయినట్టే అని అన్నారు. శాంతి ద్వారానే బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందాం అని, పాకిస్తాన్‌కు సైతం స్వతంత్రం వచ్చిందంటే అమరుడైన మహాత్మాగాంధీ శాంతియుత పోరాటం వల్లే అన్నారు. అమరుడైన మహాత్మాగాంధీ శాంతి సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న 140 కోట్ల భారతీయులు ప్రపంచంలో శాంతిని



కోరుకుంటూ అభివృద్ధి పథం వైపు దేశాన్ని నడిపించాలని కోరు కుంటున్నారని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే ఒక గొప్ప దేశంగా, ఒక గొప్ప స్ఫూర్తినిచ్చే దేశంగా నిలబెట్టాలని కోరుకు ంటున్నారని పేర్కొన్నారు. మా శాంతిని, మా శాంతి ఆకాంక్షను, చేతగాని తనంగా ఎవరైనా భావిస్తే, మా భూ భాగంలో కాలుమోపి మా ఆడబిడ్డల నుదిటి సిందూరాన్ని తుడిచివేయాలని అనుకుంటే వారిని నేలమట్టం చేసే శక్తి మా వీర సైనికులకు ఉందన్నారు. వారికి 140 కోట్ల భారతీయులు అండంగా నిలబడుతారు. జై హింద్ అంటూ ముగించారు. ఈ ర్యాలీలో మంత్రివర్గ సహచ రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి , ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు చెందిన ప్రతినిధులు, మాజీ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపా యాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదా య నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ- వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ-వర్ సెంటర్ ఏర్పాటు- చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజినల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు- చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు- చేస్తున్నామని దామోదర రాజ నర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్సులు విద్యార్థులకు అందుబాటు-లో ఉంచబోతు న్నామని, పేద వారికి వైద్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపు తున్నానని అన్నారు. అలాగే టిఆర్ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు.ఫిబ్రవరిలో హఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు. అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను నిషేధించి పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించాలని ఓవైసీ తెలిపారు. కశ్మీరీ ప్రజలను భారత్‌కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పూంఛ్‌లో పౌరులు హత్యకు గురవడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని తెలిపారు. అలాగే ఘటనలో బాధితులను ఉగ్రవాద ఘటనల బాధితులుగా గుర్తించి, వారికి తగిన పరిహారం అందించాలని అలాగే వారి ఇళ్లను తిరిగి నిర్మించాలని.. కేంద్ర ప్రభుత్వం అందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు : వీసీ సజ్జనార్

(మొదటి పేజీ తరువాయి)



ఇదే విషయంపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను ప్రశ్నించారు. తెలంగాణాలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు జీరో టికెట్ కోసం ఆధార్ ఉంటే చాలా..? ఖచ్చితంగా అప్డేట్ ఆధార్ కావాలా..? దయచేసి నిర్ధారించండి అని సజ్జనార్‌ను సదరు ప్రయాణికుడు కోరారు.దీనిపై ఎండీ సజ్జనార్ స్పందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, తదితర గుర్తింపు కార్డులను ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించి జీరో టికెట్లను తీసుకోవచ్చు. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత రవాణా సదుపాయం స్కీమ్ అమలుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు అని వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు.

# కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణం పనులకు భూమిపూజ...





**మానకొండూర్,08(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ మండలం శ్రీనివాస్ నగర్ లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవన నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. భవ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధి, మండల విద్యాధికారి మధుసూదనాచారి, స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు పిట్టల సతీష్, రామానుజం, రామిడి తిరుపతి, బండి మల్లేశం,ఎన్.బాబురావు, మాతంగి సహదేవ్, మహేందర్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్,మడుపు ప్రేమ్ కుమార్, సాయిరి దేవయ్య, కనకం కుమార్, చిరంజీవి,రాకేష్ పాల్గొన్నారు.

# ఈ.వి.ఎం గిడ్డంగిని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావిణ్య





**నడికుడ, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య గురువారం ఈ.వి.ఎం గిడ్డంగిని తణిఖీ చేసారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపబడే పిరియాడికల్ తణిఖీ నివేదిక సందర్భంగా ఎనుమాముల మార్కెట్ ప్రాంగణంలో గల ఈ.వి.ఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డ్ హాజరు, సమయపాలన రిజిస్టర్లను కలెక్టర్ తణిఖీ చేసారు. ఈ.వి.ఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సి.సి.టీ.వి కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ సూచించారు. ఈ కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి మజ్జిగ పాకెట్ల పంపిణీ
- హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్ మే 08(పిసిడబ్ల్యూ న్యూస్) :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మంచిర్యాల చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోతు శ్రవణ్ నాయక్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య ఎస్సీ సెల్ కన్వీనర్లు జీడి రమేష్, జుంజుపల్లి వివేక్ కాంగ్రెస్ నాయకులు కాడె శంకర్, దండి రవీందర్, మేడి అంజయ్య, అస్తపురం రమేష్, గాలి అనిల్, పెద్దిగారి తిరుపతి, కొట్టే ప్రభాకర్, షబానా హనీఫ్, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ 44వ డివిజన్‌లో ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు...

**కరీంనగర్,మే08(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలో గల 44వ డివిజన్ సాహెత్ నగర్ లో కార్పొరేటర్ మెండి లత చంద్రశేఖర్(మార్షల్) ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మొదలుగా కేక్ కట్ చేసి,టపాసులు కాల్చి ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్షల్ తో సహా అన్ని వర్గాల డివిజన్ పెద్దలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య




**నడికూడ, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం జరిపించి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య నిర్వాహకులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. నడికుడ మండలంలోని చర్లపల్లి లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా లారీల కొరత, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ నారాయణ, తహసీల్దార్ నాగరాజు, ఎపిఎం రమాదేవి, ఎఇఓ నాగరాజు తదితరులు ఉన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**నడికూడ, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. భూ భారతీ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం నడికూడ మండల కేంద్రంలో, నడి కూడ మండలం చర్లపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందా లు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో పరకాల ఆర్డీఓ నారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్ , గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీ వో విమల, మండల వెరిఫికేషన్ అధికారి హారిక, ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చరవాణి దొంగ అరెస్ట్

**పరకాల, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎండాకాలంలో డోర్లు తీసి పడుకోవడం వలన ఇంట్లోకి వెళ్లి చరవాణి(సెల్ ఫోన్) లను దొంగిలించుకు పోయినా.., దొంగని పరకాల పోలీసు వారు అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపినారు. అతని పేరు మహమ్మద్ సోహెల్ తండ్రి యాకూబ్ పాషా వయసు 18 కులం ముస్లిం వృత్తి కూలి, ఊరు శంభుని పేట కాలనీ వరంగల్ అను అతను తేదీ 06.05.2025 రోజు రాత్రి 12 గంటల తర్వాత పరకాల లోని ఫైర్ స్టేషన్ ముందు షట్టర్ తీసి మెస్ డోర్ అడ్డుపెట్టి ఉండగా.., లోపల కొంతమంది కింద పడుకొని ఉండగా అతను మెస్ డోర్ తీసుకొని లోపలికి వెళ్లి డ్రెస్సింగ్ టేబుల్ పై ఉన్న మూడు ఫోన్లను దొంగిలించుకుపోయినాడని, వాటిని దాచిపెట్టి దొంగిలించబడిన సెల్ఫోన్లను గురువారం ఎవరికైనా అమ్ముదామని పరకాల బస్టాండ్ వైపు వస్తుండగా.., పోలీసు వారు పరకాల బస్టాండ్ వద్ద అతన్ని పట్టుకొని, అతని వద్ద నుండి మూడు సెల్ ఫోన్ లను సీజ్ చేసినట్లు సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. ఇందులో సీజ్ చేసిన ఫోన్లు:1) ఒప్పో ప్రో. పర్పుల్ రంగు గల 5g ఫోన్, 2) ఒప్పో బ్లూ కలర్ ఫోన్, 3) ఐక్యూ లైట్ గ్రీన్ కలర్ గల 5g స్మార్ట్ ఫోన్ ఉన్నాయి.



# భూమి పట్టా పాస్ బుక్ పోయినది...

**గంగాధర,మే08(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం, ఒద్యారం గ్రామానికి చెందిన నేను మ్యాకబోయిన మల్లేశం తండ్రి పేరు బుచ్చయ్య , నా అన్నయ్య పేరు మ్యాకబోయిన దేవయ్య తండ్రి పేరు బుచ్చయ్య, వారి ఇల్లు శు భ్రం చేసినప్పుడు భూమి పట్ట పాస్ బుక్ పోయినది.పాస్ బుక్ నెంబర్: (T17040190450), కావున ఎవరికైన దొరికితే దయచేసి ఈ క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించగలరు. (1)9505519811,(2)9505390627.

# యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు



**గంగాధర, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్లాల యగ్నేష్ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నాను ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బర్త్ డే వేడుకలు...



**కరీంనగర్,మే08(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, భూక్యా రజనీష్ ఆర్ దేవేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం కల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా వాసి కావడం మన అదృష్టమని, ఆయన భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆశిస్తున్నా మని, ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, కార్యదర్శి ఎస్ శ్రీధర్ రావు, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు కొత్తకొండ శంకర్, సృజన్ కుమార్, శ్రీరాముల కిషన్, పెంచల లక్ష్మణ్ రావు ,బద్దం నర్సింహారెడ్డి, కొత్త ప్రకాశ్, కూర శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, టి. రఘువీర్, మంచికట్ల రాజేశం, కొత్త నరసింహారెడ్డి, వి . కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, మేయర్

**హనుమకొండ, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 30 వ డివిజన్ పరిధిలోని కాకతీయ జువలాజికల్ పార్క్ లోపల రూ. కోటి రూపాయలతో అంతర్గత రోడ్డు నిర్మాణం, బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు ఈ రోజు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. జూ పార్క్ సందర్శన కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుడదని ప్రత్యేక దృష్టితో నిధులను కేటాయించమని అన్నారు. వర్షాకాలం నాటికి పనులను పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. రానున్న రోజుల్లో జూ పార్క్ అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.







## 63వ డివిజన్ లో రోమన్ క్యాథలిక్ సెమెంటలీలో నూతన ఎలక్ట్రిక్ బోర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ విజయ శ్రీ-రజాలి

**హనుమకొండ, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట 63వ డివిజన్ లోని రోమన్ క్యాథలిక్ సెమెంటరీలో గురువారం నూతన ఎలక్ట్రిక్ బోర్ ను 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ-సయ్యద్ రజాలి ప్రారంభించారు. ఇటీవల క్రైస్తవ సోదరులు దహన సంస్కారాలకు వచ్చినప్పుడు నీటి సమస్యలు ఎదుర్కొనేది.., ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.., వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బోర్, ట్యాంక్ కట్టడానికి నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ శ్రీ-రజాలి మాట్లాడుతూ.. అనునిత్యం ప్రజా సమస్యలను తీర్చుకుంటూ అభివృద్ధి బాటకు తీసుకు వెళ్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. రోమన్ క్యాథలిక్ చర్చ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన గ్రేహౌండ్స్ పోలీసులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ – చతిస్గడ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మైన్స్ పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు శ్రీధర్, సందీప్, పవన్ కళ్యాణ్ గ్రేహౌండ్స్ కానిస్టేబులు మృతి చెందగా.. ఈ విషయం తెలుసుకొని, గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి చేరుకొని, మృతదేహాలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నందు పూలమాల వేసి నివాళులర్పించి అమరులైన పోలీస్ కుటుంబాలను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇదే దాడిలో వరంగల్ నగరం పైడిపల్లి గ్రామానికి చెందిన గ్రేహౌండ్స్ ఆర్ఎస్ఐ రణధీర్ తీవ్ర గాయాల పాలై హైదరాబాద్ ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అప్పటి వైద్యులకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డా. కడియం కావ్య - డా. నజీర్ దంపతులు



**హనుమకొండ, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా.., గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య - డా.నజీర్ దంపతులు మినిస్టర్స్ క్వార్టర్స్ లోని వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ.. రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# మే 20న కార్మిక ,కర్షక సమ్మెను విజయవంతం చేద్దాం రండి!

- నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి
- కనీస వేతనం 26000 రిటైర్మెంట్ పెన్షన్ 10000 చెల్లించాలి
- ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి
- ఆశ వర్కర్స్ యూనియన్, సిఐటియు సంయుక్త ప్రకటన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మే 8,(పిసిడబ్ల్యూ న్యూస్):** యజమానులకు అనుకూలంగా బిజెపి నాయకత్వం లోని ఎన్.డి.ఎ ప్రభుత్వం తీసుకొస్తున్న నిర్ణయం సరైంది కాదన్నారు,శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చిన ఈ లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలనీ కోరారు, అలాగే మా ఆశ కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ నెలకి 10,000 ఇవ్వాలని కోరుతూ మే 20న జరిగే సమ్మెలో ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొన బోతున్నట్లు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర పి హెచ్ సి, వైద్య అధికారి కి గురువారం ఆశ వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీసు అందజేశారు, ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం రేవతి కళ్యాణి మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం,సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక జాతీయ సమ్మె మేడ్చల్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఆశ కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు చేయాలని కోరారు.ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తే ఉద్య మించడమే తప్ప మరో మార్గం లేదని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలు బడా పెట్టుబడిదారులకు పారిశ్రక వేత్తలకు రునమాఫీలు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు 24 గంటల పాటు వైద్య సదుపాయాలు ప్రజలకు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో ప్రభుత్వలు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.కార్మిక కర్షక సమ్మెతో నైనా ప్రభుత్వాలు దిగివచ్చి కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేసి కార్మిక హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.శంకరమ్మ, మంగ సునీత, రాణి, జయప్రద, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించడానికి తక్షణం చర్యలు చేపట్టండి..

- మదర్సాల్లో నివసించేవారిపై వివరాలు సేకరించాలి...
- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి



**కరీంనగర్ జిల్లా,మే08(పీసీడబ్ల్యూ న్యూస్):** పహల్గం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించడానికి తక్షణం చేపట్టాలని, ఆ దిశగా జాబితా చేసి వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే తిమ్మాపూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి మదర్సాలాల్లో నివసించే ఇతర రాష్టాలకు చెందిన వారి యొక్క పూర్తి వివరాల ను సేకరించేలా చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ మండ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి గురువారం వినతపత్రం సమర్పించారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు తహసీల్దార్ ను కలిసారు. ఇటీవల కాశ్మీర్ లోని పహల్గంలో జరిగిన ఉగ్రవాదుల దాడుల తర్వాత కేంద్ర ప్రభుత్వం ఉగ్ర మూకలను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పై అనేక చర్యలు చేపట్టిందన్నారు. అలాగే దేశంలో ఉన్న పాకిస్తానీలను గడువులోగా వెళ్ళిపోవాలని తెలియజేసిన కొంతమంది ఇక్కడే నివసిస్తున్నారని తెలిపారు. అలాంటి వారందరినీ గుర్తించి , జాబితా చేసి తక్షణం దేశం నుండి పంపించడానికి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, మండలాల్లో, గ్రామాల్లో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి పంపించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు . అలాగే మదర్సాలలో వందల మంది నివాసం ఉంటున్నట్లు ఇంటలిజెన్స్ నివేదిక ఉన్న నేపథ్యం లో కరీంనగర్ కు దగ్గరగా హైవే కు ఆనుకొని ఉన్నటువంటి మండలం అయినందున అనుమానితుల కదలికలపై నిఘా ఉంచేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రం లో కోరారు. వివిధ గ్రామాల్లో గత ఇరవై ఏళ్ల క్రితం నుండి ఏర్పాటు చేసిన మదరసాల లో నివసించే తెలంగాణే తరుల వివరాలను సేకరించాలని కోరారు.భారత ప్రభుత్వం తో పాటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తింపు లేకుండా నివసించే తెలంగాణేతరులను వెంటనే వారి ప్రాంతాలకు పంపించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన క్రమంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రం లో పేర్కొన్నారు. అనంతరం నూతనంగా తిమ్మాపూర్ భాద్యతలు తీసుకున్న తహసీల్దార్ ను శాలువాతో సన్మానం చేసారు. జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మల్లారెడ్డి,వేల్పుల ఓదయ్య,దుర్గంటి శేఖర్ రెడ్డి, శాబోలు గణేష్,వేల్పుల అరవింద్ తదితరులు తహసీల్దార్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## దేశాన్ని, సైనికుల సాహసాన్ని కించపరుస్తూ,ఏగతాళి చేసేలా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత పై చట్టపరమైన చర్యలు తీసుకోండి...

- బిజెపి శ్రేణులతో కలిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి





**కరీంనగర్,మే08(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశాన్ని , సైనికుల సాహసాన్ని కించపరుస్తూ "ఆపరేషన్ సింధూర్" ను ఎగతాళి చేసే విధంగా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం రోజున బిజెపి శ్రేణులతో కలిసిజిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే, దానిని తప్పుబట్టేవిధంగా ప్రొఫెసర్ సుజాత వ్యవహరించడం దుర్మార్గమని, ఇది ముమ్మాటికి దేశద్రోహమే నన్నారు.ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యాన్ని అభినందిస్తూ కులమతాలకు అతీతంగా భారతీయులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తుంటే, అర్బన్ నక్సలైట్లు జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి కామెంట్లు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతే కాకుండా తక్షణమే ఆమెను సస్పెండ్ చేసి, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని,లేకుంటే భారత సైనిక శౌర్యపరాక్రమాలను కించపరిచేందుకు అర్బన్ నక్సలైట్లకు అనుమతిచ్చినట్టే అవుతుందని పేర్కొన్నారు.టెర్రరిస్టులు మారణాయుధాలతో మనపై దాడి చేస్తుంటే, ఇలాంటి అర్బన్ నక్సలైట్లు ఆయుధాలు వాడకుండానే అంతకన్నా ఎక్కువే దేశంపై, దేశ సమగ్రతపై దాడి చేస్తున్నారని, ఇలాంటి దేశద్రోహ చర్యలకు పాల్పడే అర్బన్ నక్సలైట్లను కాంగ్రెస్ పార్టీ దూరం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ పార్టీని దూరం పెట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వార్త విని పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసే దిశగా భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు ప్రజలు అండగా నిలవాల్సిన సమయంలో, సైనికుల మనోస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం ఎంత మాత్రం క్షమార్హం కాదన్నారు. పోలీస్ కమిషనర్ ని కలిసిన వారిలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కొలిపాక చంద్రమౌళి , నాయకులు లడ్డు ముందడ, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్...

- 54 మందికి రూ.14.91 లక్షలు మంజూరు.
- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...



**తిమ్మాపూర్,మే08(పీసీడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందించే సాయం పేదల పాలిట వరమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం వారి అవసరాలను తీర్చగలుగుతుందన్నారు ప్రజల ఆరోగ్య అవసరాల కోసమే సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించడం జరుగుతున్నదన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. 14వ విడత కింద తిమ్మాపూర్ మండలానికి చెందిన 54 మందికి 14 లక్షల 91 వేల 500 రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, గంకిడి లక్ష్మారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతి రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కాల్వ మల్లేశం, తమ్మనవేణి రమేశ్ యాదవ్, ఎస్ కొండల్ రావు, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్,రాము, రాములు యాదవ్, తిరుపతిరెడ్డి, మాచర్ల అంజయ్య, అలువాల కుమార్, పోతుగంటి శ్రీనివాస్, తొర్తి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి...

- 60 మందికి 15.63 లక్షలు మంజూరు
- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి





**మానకొండూర్,మే08(పీసీడబ్ల్యూ న్యూస్):** పేదల ఆరోగ్యంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఆయన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వపరంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ మందులు అందుబాటులో ఉంచుతోందన్నారు. అలాగే వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తుండగా, మరో వైపు వివిధ ఆస్పత్రుల్లో చేరి చికిత్స పొందిన పేదలకు ప్రబుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. నిరుపేదలకు ఆ సాయం వారికి ఎంతగానో మేలు చేస్తుందన్నారు.ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. 14వ విడత కింద మానకొండూర్ మండలానికి చెందిన 60 మందికి 15లక్షల 63వేల 500 రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, తహసీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ ప్రీతి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర శ్రీకాంత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, ఎన్.బాబురావు, మాతంగి సహదేవ్, మహేందర్, కోండ్ర సురేష్, ఎం ఇర్ఫాన్, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, అంజయ్య, అలువాల కుమార్, పోతుగంటి శ్రీనివాస్, తొర్తి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను అందజేత

- కానిస్టేబుల్ లాల్ సింగ్‌ను అభినందించిన ఎస్ఐ శ్రావణ్ కుమార్



**చిట్యాల, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. ఈ మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను కనుగొన్నాడు. కాగా మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భూపాలపల్లికి చెందిన మేడిపల్లి కుమార్, చిట్యాల మండల కేంద్రానికి చెందిన అవినాష్, గుండా తిరుపతి, నేరేడుపల్లి గ్రామానికి చెందిన తుపాకుల రాజేందర్ లను చిట్యాల పోలీస్ స్టేషన్ కు పిలిపించుకొని ఎస్ఐ శ్రావణ్ కుమార్, ట్రైన్ ఎస్ఐ హేమతో కలిసి వారి మొబైల్ ఫోన్లను వారికి అప్పగించారు. ఈ సందర్భంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను కనుగొన్న కానిస్టేబుల్ లాల్ సింగ్ ను ఎస్ఐ శ్రావణ్ కుమార్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూవేసవికాలం సెలవులో నేపథ్యంలో పిల్లలు ఈతకు వెళ్లకుండా చూడాలని, మొబైల్ ఫోన్లు ఇవ్వకూడదని, మొబైల్ ఫోన్లు ఇచ్చే సమయంలో చైల్డ్ లాక్ ఆన్ చేసి ఇవ్వాలని, ఆన్లైన్ గేమ్స్ డౌన్లోడ్ చేయొద్దని, పిల్లల్ని తమ వ్యక్తిగత ఫొటోస్ సోషల్ మీడియాలో పెట్టకుండా చూసుకోవాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్స్ కి దూరంగా ఉండాలని ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు.

# దళిత రత్న అవార్డును అందుకున్న ములుగు జిల్లా గణపాక సుధాకర్



**ములుగు జిల్లా, 08 (పిసిడబ్ల్యూ న్యూస్):** బుధవారం హైదరాబాద్ నందు గల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగరి ప్రీతం చేతుల మీదుగా దళిత రత్న అవార్డును ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు దళిత బిడ్డ గణపాక సుధాకర్ అందుకున్నారు తెలంగాణ ప్రజా చైతన్య సమితి అనే సంఘాన్ని ఏర్పాటు చేసి దళితుల హక్కుల కోసం పోరాడిన మహా వ్యక్తి సుధాకర్ ని అలాగే దళితుల కోసం సమాన విద్యను మరియు ఉచిత వైద్యాన్ని అందించాలని కోరుతూ ఒక ఉద్యమాన్నే నడిపారు దళితుల కోసం చేసిన ప్రత్యేక సేవలే వారికి అవార్డు దక్కేలా చేశాయని అన్నారు అలాగే సామాజిక ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు మరియు పెన్నులు అందించారు అలాగే అటవీ ప్రాంతంలో నివసిస్తున్న పేదలకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు అలాగే పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం మొక్కలు నాటడం లాంటి మహోన్నత కార్యక్రమాలు చేశారు వారి సేవలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారికి దళిత రత్న అవార్డును బహుకరించింది ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపాక సుధాకర్ మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఈ దళితరత్న అవార్డును అందించిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నగరగరి ప్రీతం కి మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ కి అలాగే నాకు ఈ పురస్కారం రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి వైద్య మరియు ఆరోగ్య శాఖా మాత్యులు దామోదర రాజనరసింహ గారికి పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి సీతక్క గారికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారికి అలాగే నన్ను అడుగడుగున ప్రోత్సహించిన నా మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ పురస్కారం లభించడం నాకు మరింత బాధ్యత పెరిగిందని నా దళిత సోదరుల కోసం వారి హక్కుల కోసం వారి చైతన్యం కోసం వారి శ్రేయస్సు కోసం పోరాటాలు చేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు



## ' ఐరా" చిల్డ్రన్ హాస్పిటల్‌ను ప్రారంభించిన

# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

- హనుమకొండలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటైన ఐరా చిల్డ్రన్ హాస్పిటల్

**హనుమకొండ,మే08(పీసీడబ్ల్యూ న్యూస్):**హనుమకొండలో గురువారం ఐరా పిల్లల హాస్పిటల్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ' ఐరా" చిల్డ్రన్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అందరికి అందుబాటులో పిల్లల హాస్పిటల్ ఉండటం గర్వకారణమని, ఈ హాస్పిటల్ లో అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయని అన్నారు. బాలసముద్రం లోని ఏకాశీల పార్క్ పక్కన గల ఐరా హాస్పిటల్ లో అనుభవం గల డాక్టర్స్ ఉన్నారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రారంభ ంలో హనుమకొండ జిల్లా వైద్యధికారి డాక్టర్ అప్పయ్య, హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఏ. నవీన్, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ డి.సాయిచందర్, డాక్టర్ ఎం.రాజా, డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ అరుణ్, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ అరవింద్, డాక్టర్ రమేశ్, హాస్పటల్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూర్ బస్ డిపో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంలో పాల్గొనండి

- మీ అమూల్యమైన సలహాలు సూచనలు డిఎంకు అందజేయండి






**తోరూర్ ప్రతినిధి,మే 8(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని టీజీఎస్ఆర్టిసి బస్ డిపోలో బ్రదర్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నేడు ఏర్పాటు చేశారు. ఈ డిపో పరిసర ప్రాంతాల్లోని ప్రజలు మీ అమూల్యమైన సలహాలు సూచనలు టీజేఎస్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ పద్మావతికి తెలియజేయండి. ఉదయం 11 గంటల నుండి పగలు12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తొర్రూర్ డిపో మేనేజర్ వి. పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయారూట్లలోని బస్సుల గురించి, బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయగలరు. అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి మీ యొక్క విలువైన సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించగలరని తెలియజేశారు.మీరు చేయవలసిన ఫోన్ నెంబర్9959226053.

# రాజధాని ఏసీ బస్సు సమయపాలన పాటించండి

- ఆత్మకూరు బస్ స్టాప్‌ను తొలగించాలని కోరుతున్న ప్రయాణికులు
- సూపర్ లగ్జరీ, రాజధాని ఏసీ బస్సు కూడా తేడా ఏంటి?






**తొర్రూర్ ప్రతినిధి, మే 8(పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాజధానికి మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పి జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ నుండి ఈనెల 3 తేదీన తొర్రూరు డిపోకు ఆదాయాన్ని తీసుకొచ్చే77, లక్కీ నెంబర్ 5 బస్సును పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాజధాని ఏసీ బస్సు ప్రారంభించారు. అదృష్టం ఉంటే అందరికీ కలిసి రాదని అంటారు పెద్దలు తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతికి సన్నూరు దేవాలయం పద్మావతి అమ్మవారి దీవెనలు ఉండటంతో ఏ పని ప్రారంభించిన ఘన విజయాలే సాధిస్తున్నారని పట్టణ వాసులు కూడా పేర్కొంటున్నారు. రాజధాని ఏసీ బస్సు ఉప్పల్ ఎక్స్ రోడ్ కు బయలుదేరే సమయాలను ఏర్పాటు చేసినప్పటికీ తొర్రూర్ బస్టాండ్ నుంచి బయలుదేరేటప్పుడు సమయపాలన పాటించడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా సూపర్ లగ్జరీ బస్సు రాజధాని ఏసీ బస్సుకు తేడా లేకుండా బస్సు స్టాప్ లలో ఆత్మకూరు ఉండటంతో ఉప్పల్ నుండి తొర్రూర్‌కి వచ్చే ప్రయాణికులకు అసౌకర్యం ఏర్పడుతుందని కొందరు ప్రయాణికులు మండిపడు తున్నారు. దీనికి గల కారణాలు కూడా ప్రయాణికులు తెలియపరుస్తున్నారు. ఉప్పల్ ఎక్స్ రోడ్ లో రాజధాని ఏసీ బస్సు కావడంతో ఆత్మకూరు వరకు 110 రూపాయలు వెచ్చించి ప్రయాణం వ స్తున్నా రని 370 రూపాయలు వెచ్చించి అదే బస్సులో తొర్రూర్ కుప్రయాణం చేసే ప్రయాణికులకు కొన్ని సమయాలలో సీటు లేకుండా పోతుందని ఆవేదనతో పాటు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు?. సూపర్ లగ్జరీ బస్సు కు రాజధాని బస్సుకు తేడా ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. తొర్రూర్ డిఎం చొరవ తీసు కొని బస్సు చార్ట్ లో నుండి ఆత్మకూర్ స్టేజిని తొలగించాలని కొందరు ప్రయాణికులు కోరుతున్నారు.





# గుర్తురు గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి

- ఝాన్సీ రాజేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**తొర్రూరు ప్రతినిధి, మే 8(పీసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామంలో ముదిరాజ్ కులస్తులు ఆహ్వానం మేరకు గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి జాతరలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ జాతరలో వారు ముదిరాజ్ కుల పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి గారు ప్రసంగిస్తూ పెద్దమ్మ తల్లి వంటి గ్రామ దేవతలు మన సంప్రదాయాల ప్రతీకలు. ఇవి మన పూర్వికుల ఆధ్యాత్మికతను, సమాజ ఐక్యతను చాటే సందర్భాలు. జాతరలు కేవలం ధార్మిక వేడుకలే కాకుండా, సామాజిక సౌభ్రాతృత్వానికి, కలిసికట్టుగా ఉన్నతిరాగడానికి దోహదపడే పర్వదినాలు, అని పేర్కొన్నారు. ఝాన్సి రెడ్డిని గ్రామస్తులు ఘనంగా స్వాగతించగా, ముదిరాజ్ కుల పెద్దలు వారికి తమ అభినందనలు తెలిపారు. గ్రామానికి సంబంధించి కొన్ని సమస్యలు వారి దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇక ముదిరాజ్ సమాజం దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందని, వారి అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఝాన్సి రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. వారి కులం ప్రత్యేక గుర్తింపు పొందేలా ప్రభుత్వం తరఫున కృషి చేయాల్సిన కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు పూజల్లో పాల్గొనడం గ్రామస్తుల్లో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.

# ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి 08మే(పీసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రవాణా మరియు బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కరీంనగర్ ఆధ్వర్యంలో స్థానిక మంచిర్యాల చౌరస్తా వద్ద "కేక్ కటింగ్ చేసి మజ్జిగ పంపిణీ" కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి .కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా చైర్మన్ మరియు నగర కాంగ్రెస్ అధ్యక్షులు , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీ కొరివి అరుణ్ కుమార్,ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ ఎన్నం రాయమల్లు.ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ జుంజుపల్లి వివేక్ , జిడి రమేష్.నగారా కాంగ్రెస్ నాయకుడు దండి రవీందర్.మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య , అస్తపురం రమేష్ గజ్జెల ఆనందరావు,కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు...

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలు

**హుజురాబాద్:08మే(పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుడు ప్రస్తుత రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న 58 జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల మైదానంలో మొక్కలు నాటి ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, ఉపాధ్యక్షులు మేకల రాజు కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, మరియు ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్ట సాయి, బాలు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**రామడుగు, మే 08 (పీసీడబ్ల్యు న్యూస్):** యువజన కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపూరం పరశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదినం ను పురస్కరించుకుని రామడుగు మండల కేంద్రము లో హైస్కూల్ మైదానంలో చిన్నారులతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరశురామ్ గౌడ్ కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ మామిడి దిలీప్ కుమార్ యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చొప్పదండి అనిల్ కుమార్,నేరెళ్ళ మల్లేశం,మల్యాల అక్షయ్ కుమార్, ఎడవెల్లి సాగర్ మరియు వాలీబాల్ కోచ్ ఆశాలు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత సైనిక చర్యకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ



**రామడుగు, మే0 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాముడు మండల కేంద్రంలోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత సైనిక చర్యకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. వాకర్స్ యూనియన్ అధ్యక్షులు ఐతర వేణిశ్రీనివాస్ సముద్రాల నారాయణ అలావుద్దీన్ రామకృష్ణ రాగం మహేష్ వాలీబాల్ కోచ్ సుంకే ఆశలు బర్కత్ అలీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ మేకల రమేష్









**చిట్యాల, మే 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో (మోడల్ స్కూల్) ఆదర్శ పాఠశాల కళాశాలలో 20 25 సంవత్సరం గాను పదో తరగతి పరీక్షలలో వందకు 99% ఉత్తీర్ణత సాధించారని ఆదర్శ పాఠశాలలో ఫస్ట్ ర్యాంకు సెకండ్ ర్యాంకు సాధించిన విద్యార్థినులను నిహారిక కీర్తనలను ప్రిన్సిపాల్ మేకల రమేష్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వీట్లు పంచి విద్యార్థినులను అభినందించారు 99 శాతం ఉత్తీర్ణత సాధించడానికి విద్య జ్ఞానాన్ని అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరికీ అభినందనలు తెలియజేశారు

# వేడుకల్లో పాల్గొన్న దాసరి అజయ్ కుమార్ యాదవ్

**హైదరాబాద్, మే 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** చింతకుంట శ్రీనివాస్ యాదవ్–లావణ్య వివాహ వార్షికోత్సవ వేడుకల్లో బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మహేష్ యాదవ్, మహబూబ్ నగర్ జిల్లా బీసీ జన చైతన్య వేదిక అధ్యక్షులు గోపాల్ యాదవ్ పాల్గొన్నారు. గురువారం నక్కలపల్లి గ్రామానికి వచ్చి చింతకుంట శ్రీనివాస్ యాదవ్ దంపతులను ఘనంగా సన్మానించారు. వారిరువుకి శుభాకాంక్షలు తెలియజేశారు.



# నిద్రమత్తులో అధికారులు అంధకారంలో జాతీయ రహదారులు?

## ● వెలుగని వీధి దీపాలు, ప్రమాదాలకు నిలయంగా మారుతున్న ప్రధాన కూడళ్ళు

**తొరూర్ ప్రతినిధి,మే 8(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇది ప్రధాన జాతీయ రహదారి. ఈ రహదారిలో రాత్రింబవళ్లు ద్విచక్ర వాహనాలు మొదలుకొని భారీ వాహనాలు కూడా వేల సంఖ్యలో ప్రయాణిస్తాయి. ఈ ప్రాంత అధికారులు పగలు కిందికే చూస్తున్నారు, రాత్రి వేళలో పైకి మాత్రం చూడటం లేదని వాహనదారులు మండిపడుతున్నారు?. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జాతీయ రహదారిలో గల ప్రధాన పట్టణంలో ఏర్పాటు చేసిన వీటి దీపాలను వెలుగని వాటి స్థానంలో కొత్త బల్బులను ఏర్పాటు చేసి అంధకారంలో ఉన్న రహదారిని వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ప్రధాన కూడలిలో ఎటువైపు నుండి ఏ వాహనం వస్తుందో తెలియక అందులోనూ ఏర్పాటు చేసిన డివైడర్ కూడా చీకట్లో గుర్తుపట్టేందుకు వీలు



లేకుండా పోతుందని దానివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని భారీ వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో మున్సిపల్ అధికారులు జాతీయ రహదారిని వెడల్పు చేసే కార్యక్రమాన్ని మొదలుపెట్టి అర్ధాంతరంగా మధ్యలో వదిలేశారని దీనివలన రోడ్లపైనే వాహనాలను నిలపడం,చిరు వ్యాపార బండ్లను రహదారిలోని వారు వ్యాపారం చేసుకోవడంతో



వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తుందని కొందరు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు?. వరంగల్ నుండి ఖమ్మం వెళ్లే జాతీయ రహదారిలో గల తొర్రూర్ రెవిన్యూ డివిజన్ రహదారుల పరిస్థితి ఇది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారి వెంట ఏర్పాటుచేసిన స్తంభాలకు వీధి దీపాలు అమర్చి అంధకారాన్ని తొలగించాలని కోరుతున్నారు.

# మదర్సాలల్లో నివసించేవారిపై వివరాలు సేకరించాలి

## ● తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 08మే(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి మదర్సాలాల్లో నివసించే ఇతర రాష్టాలకు చెందిన వారి యొక్క పూర్తి వివరాల ను సేకరించేలా చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ మండ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి గురువారం వినతపత్రం ఇచ్చారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు తహసీల్దార్ ను కలిసారు. ఇటీవల కాశ్మీర్ లోని పహాల్గం లో ఉగ్రవాదులు చేసిన దాడుల్లో మృతి చెందిన విషయం లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వందల మంది నివాసం ఉంటున్నట్లు ఇంటలిజెన్స్ నివేదిక ఉన్న నేపథ్యం లో కరీంనగర్ కు



దగ్గరగా హైవే కు ఆనుకొని ఉన్నటువంటి మండలం అయినందున అనుమానితుల కదలికలపై నిఘా ఉంచేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రం లో కోరారు. వివిధ గ్రామాల్లో గత ఇరవై ఏళ్ల క్రితం నుండి ఏర్పాటు చేసిన మదరసాల లో నివసించే తెలంగాణే తరుల వివరాలను సేకరించాలని కోరారు.భారత ప్రభుత్వం తో పాటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తింపు లేకుండా నివసించే తెలంగాణేతరులను వెంటనే వారి ప్రాంతాలకు పంపించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన క్రమంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రం లో పేర్కొన్నారు. అనంతరం నూతనంగా తిమ్మాపూర్ భాధ్యతలు తీసుకున్న తహసీల్దార్‌ను శాలువాతో సన్మానం చేసారు. జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మల్లా రెడ్డి,వేల్పుల ఓదయ్య,దుర్గుంటి శేఖర్ రెడ్డి, శాబోలు గణేష్,వేల్పుల అరవింద్ తదితరులు తహసీల్దార్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# కాషాయ దళపతిగా రెండవసారి నియమితులైన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్



**చిట్యాల, మే 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి బుర్ర వెంకటేష్ గౌడ్ జాతీయ సమైక్యతే లక్ష్యంగా..హిందూ భావజాల వ్యాప్తికై బుర్ర వెంకటేష్ గౌడ్ విద్యార్థి దశలోనే జాతీయ భావాలను అలవర్చుకొని..దేశ సమైక్యతే లక్ష్యంగా పనిచేస్తున్నారు ఏబీవీపీలో చిట్యాల మండల కన్వీనర్ గా, భూపాలపల్లి బాగ్ ప్రముఖ్ గా పనిచేసిన ఆయన అనంతరం భారతీయ జనతా యువమోర్చాలో ఉమ్మడి వరంగల్ జిల్లా క్రియాశీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన యువమోర్చా జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఆయన అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ పటిష్టతకు విశేష కృషి చేస్తూ..ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపిస్తూ..ప్రభుత్వంపై పోరాటం చేస్తూ పార్టీ ఎదుగుదలకు విశేష కృషి చేస్తున్న క్రమంలో ఆయనను బిజెపి చిట్యాల మండల ప్రధాన కార్యదర్శిగా, అనంతరం బిజెపి మండల అధ్యక్షుడిగా నియమించింది. కాగా రెండవసారి కూడా పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల సంస్థగత ఎన్నికల బుర్ర వెంకటేష్ గౌడ్ ను రెండవసారి భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు..కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, నాగపురి రాజమౌళి గౌడ్ జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి వెన్నంపల్లి పాపయ్యా ,కన్నం యుగదిశ్వర్, దొంగల రాజేందర్ ,మరియు జిల్లా మండల నాయకులకు వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టాన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ బలోపితానికి నిరంతరం కృషి చేస్తానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో కాషాయ జెండాను ఎగురవేసేందుకు కృషి చేస్తానన్నారు.

# ఎంత ఎదిగినా కన్న ఊరిని మర్చిపోను

## ● ఆలయానికి ఆరు లక్షల వితరణ: బాలసాని మహేష్



**రామడుగు, మే08(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామానికి చెందిన బాలసాని మహేష్ అనే యువకుడు గత 19 సంవత్సరాలుగా సింగపూర్ దేశంతో పాటు న్యూజిలాండ్లో నివసిస్తూ తను జన్మనిచ్చిన ఊరును మరువలేక తన ఉదారతను చాటుకున్న వ్యక్తి. చిప్పకుర్తి గ్రామంలోని గౌడ కుల సంఘానికి సంబంధించిన రేణుక ఎల్లమ్మ ఆలయానికి తన తల్లిదండ్రులైన బాలసాని శంకరయ్య శంకరమ్మ లచ్చుమ్మల కోరిక మేరకు ఆరు లక్షల రూపాయల నగదు అందించి తన ఉదారతను చాటుకున్నాడు. గత ఎనిమిది సంవత్సరాలుగా న్యూజిలాండ్ దేశంలో భార్య అలేఖ్య కూతురు కృషితాపార్వి లతో గ్రీన్ కార్డ్ రెసిడెన్షియల్ గా నివసిస్తూ ఉంటున్నారు. కాగా తన స్వగ్రామమైన చిప్పకుర్తిలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల పండుగను దర్శించుకునేందుకు ఏకంగా న్యూజిలాండ్ నుండి తన కుటుంబంతో సహా స్వగ్రామానికి చేరుకొని ఆలయ దర్శనం చేసుకొని అనంతరం ఆరు లక్షల రూపాయలు అందించడంపై కులస్తులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మహేష్ మాట్లాడుతూనా జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన ఎన్ని ఖండాలు దాటి నివసించిన కన్న ఊరును ఎప్పటికీ మర్చిపోను అంటూ మహేష్ అన్నారు. ఆ తల్లిదండ్రుల ఆశీస్సుల తో నేను ఇంత ఎత్తుకు ఎదగడం వారి రుణం తీర్చుకునే అందుకే నా సాయశక్తుల కృషి చేస్తానని దానితోపాటు గ్రామా నికి కూడా సహాయ సహకారాలు అందిస్తానని బావేగ్వేదం వెలిబుచ్చారు.

# కొత్త గ్రామ పంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి



**జోగులాంబ మే 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో 13 మండలాలు ఉన్నాయి అందులో కొత్త గ్రామపంచాయతీలో అప్పుడు ప్రభుత్వం లో ఏర్పడ్డాయి చాలా గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు సీనియర్ మేటుగా పనిచేస్తున్నారు సీరియల్ మీటుకి అసలు జీతం లేదు అలాగే గత ఐదు సంవత్సరాల నుండి సీనియర్ మేటుగా పనిచేస్తున్నారు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ఫీల్ అసిస్టెంట్లను నియమించాలని చాలా రోజుల క్రితం ప్రభుత్వాన్ని కోరడం జరిగింది కానీ ఏమాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఫీల్డ్ అసిస్టెంట్లు లేక గ్రామపంచాయతీలో పనులు జరగడం లేదు ఫీల్డ్ అసిస్టెంట్ ఉంటేనే గ్రామంలో ప్రతి పని ప్రభుత్వం పరంగా అన్ని పనులు ఫీల్డ్ అసిస్టెంట్లు చూసుకుంటారు సీనియర్ మేటు ఏమాత్రం అధికారులను అడిగి చేయలేకపోతున్నారు ఫీల్డ్ అసిస్టెంట్ లేక పంచాయతీ సెక్రెటరీ మరియు టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామంలో చాలా ఇబ్బంది పడుతున్నారు అదికాక గ్రామాల్లో పొలిటికల్ గా లీడర్లు ఇబ్బంది పెడుతున్నారు అందువల్ల ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పలుమార్లు వినతి పత్రాలు మరియు నిరసనలు చేయడం జరిగింది ప్రభుత్వం ఏం మాత్రం పట్టించుకోవడం లేదు ఫీల్డ్ అసిస్టెంట్ ఉంటేనే గ్రామంలో ప్రతి పని ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించడం జరుగుతుంది. వాళ్లు లేని పక్షంలో చానా గ్రామంలో ఉపాధి హామీ పనులు జరగడం లేదు ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నచోట పక్క గ్రామం కూడా వాళ్లే చూసుకోవాలని చెబుతున్నారు కానీ వాళ్లకి ఒక గ్రామ పంచాయతీ చేయడానికి టైం సరిపోదు మరియు పక్క గ్రామం వచ్చి చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు అయినా కూడా మెట్లు పని గత ఐదు సంవత్సరాలు నుండి చేస్తున్నారు ఒక్క రూపాయి జీతం లేక అలాగే చేస్తున్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రప్రభుత్వం తొందరగా సీనియర్ మెట్లు ఉన్నచోట ఫీల్ అసిస్టెంట్ నియమించాలని రాష్ట్ర మంత్రివర్యులు పంచాయతీరాజ్ శాఖ సీతక్క ను జోగులాంబ గద్వాల జిల్లా తరపున కోరడం జరుగుతుంది తొందరగా ఫీల్ అసిస్టెంట్ లేని చోట నియమించాలని జిల్లా కలెక్టర్ మంత్రి దృష్టికి అలాగే సీఎం చూస్తే కి తీసుకువెళ్లాలని సీనియర్ మీట్ యూనియన్ మరియు జిల్లా అధ్యక్షులు యు నరసింహ కోరడం జరుగుతుంది

# రైతులు వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలి: అదనపు కలెక్టర్

**జోగులాంబ,8 (పీసీడబ్ల్యూ న్యూస్):** గద్వాల జిల్లా గట్టు మండలంలోని ఆరగిద్ద శివారులో జరుగు తున్న ఉపాధి హామీ పనులను గురువారం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ పనుల ను మొక్కుబడిగా కాకుండా నిర్ణీత కొలతల్లో చేస్తే ఆశించిన స్థాయిలో కూలీ డబ్బులు అందుతాయని స్పష్టం చేశారు.రైతులు ఒకరికి చేయి చాచే విధంగా కాకుండా చేతితో ఒకరికి ఇచ్చే విధంగా రైతులు, రైతు కూలీలు ఆర్థికంగా ఎదగాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నరసింగరావు తెలిపారు.



## నా మహాభారతంలో నేనే కృష్ణుడిని మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్



మహాభారంతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు.అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమీర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమీర్ ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకుంటున్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటాను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా. ఒకవేళ ఫ్లాప్ అయితే ఒక్క రూపాయి కూడా తీసుకోను. ఎందుకంటే సినిమా నష్టాల్లో కూడా నేను బాధ్యత తీసుకోవాలి అనుకుంటాను' అంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. మొత్తంగా మహాభారతం ఎలా తీస్తారన్న ఆసక్తి నెలకొంది.

# హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి




### - జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ– వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎ÷–లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా ర్యాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్–ప్రొడక్షన్, ÷ఎఎ÷ృ, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ –టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెడ్ అయ్యాయి.

## ఇట్స్ న్యూ బిగినింగ్.. సమంత ఆసక్తికర పోస్ట్



ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు– బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు– ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె–స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.

## పాక్ నటుల వ్యాఖ్యలపై మండిపడ్డ సినీ వర్కర్స్





### - వారికి భారత్‌లో చోటు ఇవ్వొద్దని నిర్ణయం

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పాకిస్థానీ నటీనటులు ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది. వారిని తక్షణమే చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చింది. కళల పేరుతో ఇలాంటివారికి గుడ్డిగా మద్దతు ఇవ్వొద్దని చిత్ర పరిశ్రమను అసోసియేషన్ కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. వారి కామెంట్స్ మన దేశాన్ని అగౌరవపరచేలా ఉండడం మాత్రమే కాదు.. ఉగ్రవాదం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయకులను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను కూడా అవమానించేలా ఉన్నాయి. మన చిత్ర పరిశ్రమలో వర్క్ చేసే పాకిస్థానీ కళాకారులు, చిత్రనిర్మాతలపై పూర్తిగా బ్యాన్ విధించాలి. భారతీయులెవరూ వీరిని అభిమానించొద్దు. కళ పేరుతో ఇలాంటి కళాకారులకు గుడ్డిగా మద్దతు ఇవ్వడం జాతీయ గౌరవాన్ని అగౌరవ పరచడమేనని చిత్ర పరిశ్రమ అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశం కోసం ఐక్యంగా నిలబడదాం భారతీయ గాయనీ గాయకులు పాక్ సింగర్స్‌తో వేదికలను పంచుకోవద్దని సూచించింది. జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.

## పిల్లలను కనడం... ఓ పెద్ద టాస్క్: దీపిక




బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె–రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్క–టైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చింది.